రాష్ట్రాన్ని సాధించిన వాళ్లం.. కేసులకు భయపడతామా

వలిగొండలో రాస్తారోకో

వలిగొండ, మహా: రాష్ట్రాన్ని సాధించిన వాళ్ళం కేసులకు భయపడతామా అంటూ ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో కేసీఆర్ పై సీట్ విచారణ పేరుతో వేధించడం దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ ఆదేశాల మేరకు వలిగొండ మెయిన్ రోడ్డుపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోరాస్తారోకో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి వంగాల వెంకన్న మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ నాయకులు పలుసం రమేష్ కొమురెల్లి సంజీవరెడ్డి ఎలిమినేటి జంగారెడ్డి (ఏజేఆర్) కీసర్ల సత్తిరెడ్డి వలిగొండ పట్టణ అధ్యక్షులు అప్రోచ్చా సిరెడ్డిగూడెం సర్పంచ్ రాపోలు గోపీగురునాథపల్లి సర్పంచ్ ఆవుల నరసింహ జనార్దన్ రెడ్డి బొడ్డుపల్లి కృష్ణ నీలం నరేందర్ మొగిలిపాక సర్పంచ్ జడిగే బిక్షపతి కొండూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే కెసిఆర్ కు సిట్ నోటీసులు

మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి

హుజూర్ నగర్ మహాతెలంగాణ రాష్ట్ర సాధకుడు అభివృద్ధి ప్రబోధకుడు ఉద్యమ నేత తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై వారి కుటుంబ సభ్యులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా కక్షపూరితంగా పెడుతున్న రాజకీయ కేసుల్లో భాగంగానే ఈరోజు కేసీఆర్ సిట్ నోటీసులను జారీ చేయడం జరిగిందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వికృత రాజకీయ క్రీడతో తాత్కాలికంగా శునకానందం పొందడానికి ఈరోజు కేసీఆర్ పై సిట్ విచారణ చేపట్టడం రాజ్యాంగ విరుద్ధ అప్రజాస్వామిక చర్య అని కొప్పుల సైదిరెడ్డి ధ్వజమెత్తారు కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కానీ రాజ్యాంగ వ్యవస్థలను కానీ పరిగణలోకి తీసుకోకుండా పక్షపాత ధోరణితో నియంతృత్వంగా వ్యవహరిస్తుందని ఇటువంటి చర్యలను తెలంగాణ సమాజం హర్షించదన్నారు ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని దద్దమ్మ ప్రభుత్వం ఇది అని ఎన్నికల వాగ్దానాల నుంచి నైనీ బొగ్గు గనుల కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా తలతోక లేని ఫోన్ ట్యాపింగ్ కేసును తెరపైకి తీసుకువచ్చి అవినీతి సంపాదన వాటాలలో ముఖ్యమంత్రికి మంత్రులకు మధ్య వచ్చిన గొడవల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ఈ ప్రభుత్వం నానా తంటాలు పడుతుందన్నారు కాంగ్రెస్ పాలనలో ప్రజల వాక్ స్వాతంత్ర్యాన్ని హరించే విధంగా నిరసన తెలిపే స్వేచ్ఛను కూడా కోల్పోయారన్నారు ఈ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు ముందస్తు అరెస్టులతో ప్రజలను నిలవరించాలనుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవివేకానికి నిదర్శనం అన్నారు కెసిఆర్ ను ఫోన్ ట్యాపింగ్ కేసులోసిట్ విచారణకు పిలవడాన్ని ఖండిస్తూ హుజూర్ నగర్ లో నిరసన కార్యక్రమానికి బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ముందస్తు అరెస్ట్ అయిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి సర్పంచులు అద్దంకి సైదేశ్వర రావు,గవినిలింగస్వామి మాజీ సర్పంచులు అన్నెం శిరీష కొండారెడ్డి షేక్ అలీ ఉప సర్పంచ్ వెంగళరావు మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి, ఎండి ముజీబ్, నందిరెడ్డి సైదిరెడ్డి, షేక్ హుస్సేన్ మియా, వీరమల్ల సుందరయ్య,దుర్గి నరసింహారావు, మేడి రాము,కడియాల రమేష్, ఇస్మాయిల్, సుందర్, రాంబాబు, సతీష్, సైదా, రాము,కీత కృష్ణమోహన్, నకిరేకంటి కోటయ్య పాల్గొన్నారు

కెసిఆర్ జోలికొస్తే అగ్గి పుట్టిస్తాం

ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

భువనగిరి, మహా :కెసిఆర్ జోలికొస్తే అగ్గిపుట్టిస్తామంటూ సిట్ పేరిట కెసిఆర్ ను వేధించడం మానుకోవాలని లేకుంటే రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తామని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు ఆదివారం భువనగిరి ప్రిన్స్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

సూర్యాపేట జిల్లా ఎస్ పి నరసింహ

సూర్యాపేట జిల్లా మహా:శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 28 వ తేది వరకు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ప్రకటన విడుదల చేశారు జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహింస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు.సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను,అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవని బాణాసంచా,డీజేలు ఉపయోగించవద్దని ఎస్పీ ఆదేశించారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ల పిలుపు

హుజూర్ నగర్ మహా:ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ల పిలుపు మేరకు నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని హుజూర్ నగర్ పట్టణంలో ఆదివారం ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ,సీఐటీయూ, టీఎన్టీయూసీ,టిఆర్ఎస్ టు యు తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గం హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. లేబర్ కోడ్స్ పేరుతో కార్మికులకు ఉన్న హక్కులను హరిస్తూ, ఉద్యోగ భద్రతను దెబ్బతీస్తూ, వేతనాలు తగ్గించే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)ను నిర్వీర్యం చేయడం, నిధులు తగ్గించడం ద్వారా గ్రామీణ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతుండటం,ధరల పెరుగుదలతో కార్మికులు తీవ్ర ఆర్థిక భారాన్ని మోస్తుండగా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా విధానాలు చేపడుతోందని అన్నారు. వెంటనే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, జీ రామ్ జీ స్కీం సహా కార్మిక వ్యతిరేక నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, గ్రామీణ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ముఖ్య నాయకులు బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, ఐ ఏ ఐ టి యు సి జిల్ల అధ్యక్షులు జడ శ్రీనివాస్, టిఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి,ఐ ఎన్ టి యు సి హుజుర్ నగర్ మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి, గరిడేపల్లి మండల అధ్యక్షులు వల్లపుదాసు రాజు, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు సావిత్రి. పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, ప్రధాన కార్యదర్శి వీరబాబు, ఎస్ డబ్ల్యూ సి గోడమ్స్ యూనియన్ అధ్యక్షులు కందుల వెంకన్న, జిల్లా నాయకులు కత్తుల రవీందర్, ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వర్లు, రాంమూర్తి. సిఐటియు నాయకులు, మల్లయ్య, పద్మ, నాగేశ్వరరావు, పర్వతాలు, అంజయ్య.టిఆర్ఎస్ కే వి నాయకులు చలవాది సైదులు, టి ఎన్ టి యు సి నాయకులు గుండేబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట మున్సిపాలిటీ ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలి

ఏఐసిసి ఇంఛార్జి సెక్రటరీ విశ్వనాథన్

సూర్యాపేట జిల్లా మహా:సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జి సెక్రెటరీ విశ్వనాథన్ పాల్గొని నాయకులు అందరూ ఏకాభిప్రాయం తో సూర్యాపేట మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని నాయకులందరి కలయిక చూస్తుంటే తప్పకుండా మున్సిపాలిటీ గెలుస్తామనే పూర్తి నమ్మకం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, పిసిసి ప్రధాన కార్యదర్శిచకిలం రాజేశ్వరరావు,అనుములపురి రవిబాబు,ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్,ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యండి అంజద్ అలీ,నాయకులు పెద్దిరెడ్డి రాజా, ముదిరెడ్డి రమణారెడ్డి,షఫీ ఉల్లా,గట్టు శ్రీనివాస్,రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పై సిట్ విచారణకు వ్యతిరేకంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తల భారీ నిరసన

సూర్యాపేట జిల్లా మహా:తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో టిఆర్ఎస్ నాయకులు బైటాయించి భారీ నిరసన తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని వ్యక్తిగతంగా అగౌరవపరచడమే ఏకైక లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, చట్టాలను సైతం లెక్కచేయకుండా న్యాయవ్యవస్థను కించపరుస్తూ సిట్ నోటీసుల పేరుతో దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. సిట్ అధికారుల తీరును నిరసిస్తూ, ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దాదాపు 1000 బైకులతో కోర్టు చౌరస్తా నుండి ప్రారంభమైన ర్యాలీ పి ఎస్ ఆర్ సెంటర్, వాణిజభవన్, శంకర్ విలాస్ సెంటర్, నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ కొనసాగింది ఆదివారం నల్ల బ్యాడ్జీలతో శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో మాయమాటలతో ఆరు గ్యారెంటీలు 420 అబద్ధపు హామీలతో పబ్బం గడుపుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని ఎండగట్టే దిశగా వారి తీరుపై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్,ట్రై కార్ మాజీ చైర్మన్ సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ రామచంద్రనాయక్,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంబటి రాంబాబు చంద్రబాబుకి బహిరంగ క్షమాపణ చెప్పాలి

హుజూర్ నగర్ టిడిపి నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్

హుజూర్ నగర్ మహా: ఏపీ వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఉద్దేశించి ఉపయోగించిన భాష అత్యంత హేయమైనది, జుగుత్సాహకరమైనదని తెలుగుదేశం పార్టీ నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్ విమర్శించారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో ఆయన విలేకరు సమావేశంలో మాట్లాడారు.అసహనం,దిగజారుడు తనంతో అంబటి రాంబాబు వాడిన పదజాలం సభ్య సమాజంచీదరించుకునే రీతిలో ఉన్నదన్నారు.ప్రతిపక్ష నాయకులు బాధ్యతతో ప్రజాస్వామ్య రీతిలో వ్యవహరించాలే కానీ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అసభ్య పదజాలంతో బూతులు తిడితే ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు చూస్తూ ఊరుకోరన్నారు. అంబటి రాంబాబు తన తప్పు తెలుసుకొని చంద్రబాబు నాయుడుకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషిపతి,టిఎన్టియుసి పట్టణ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న యాదవ్,అజ్మీరా రాము నాయక్,భూక్య గోపి,సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి బిడ్డను.. పారిపోయే రకాన్ని కాదు

ప్రజల కోసం భక్తుల కోసం పంతం నెగించుకునే రకాన్ని

తప్పుడు ప్రచారంపై నిప్పులు చేరిగిన మంత్రి సీతక్క

మేడారం, మహా : ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా తనపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. మనసా-వాచా-కర్మణా చిత్తశుద్ధితో ఆదివాసీల అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం పరితపించే ఆదివాసి బిడ్డను తాను అని పేర్కొన్నారు. తాను పారిపోయే రకం కాదని, భక్తులు-ప్రజల కోసం పంతం నెగ్గించుకునే రకమని స్పష్టం చేశారు. ఆదివాసి అస్తిత్వం, తల్లుల పట్ల అచంచల భక్తి తన జీవన విధానమని, మేడారం జాతర దిగ్విజయాన్ని జీర్ణించుకోలేక కొందరు చేసే కుట్రలకు భయపడబోనని మంత్రి తెలిపారు.

జాతరను విజయవంతంగా నిర్వహించినట్లే, జాతర అనంతరం చేపట్టాల్సిన పనులన్నీ సమర్థంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఐదువేలకు పైగా పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి మేడారం పరిసరాలను పూర్తిగా పరిశుభ్రం చేస్తున్నామని, రేయింబవళ్లు కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. వీఐపీల అధిక రాకపోకల కారణంగా కొన్ని చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడిన మాట వాస్తవమేనని, ఆ సమయంలో ఆర్టీసీ బస్సులు కూడా చిక్కుకుపోయాయని మంత్రి వివరించారు. అయితే ఘట్టమ్మ దేవాలయం వద్ద ట్రాఫిక్ జామ్ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఘట్టమ్మ దర్శనం అనంతరం సమ్మక్కకు వచ్చే సంప్రదాయం దృష్టిలో ఉంచుకుని అక్కడ సజావుగా రాకపోకలు కొనసాగించగలిగామని చెప్పారు. ఈసారి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించగలిగామని తెలిపారు.

భక్తితో పాటు బాధ్యత, సంయమనం పాటిస్తూ దర్శనాలకు రావాలన్న ప్రభుత్వ విజ్ఞప్తి ఫలించిందని, అందుకే జాతర బ్రహ్మాండంగా సాగిందని మంత్రి పేర్కొన్నారు. సమ్మక్క-సారలమ్మలతో తమకు భావోద్వేగ బంధం ఉందని, అందుకే ప్రతి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించామని చెప్పారు. గుడి నిర్మాణ బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుందని, జాతరకు ముందే శాశ్వత నిర్మాణ పనులు పూర్తి కావడం వల్లే భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిందని తెలిపారు. గతంలో జాతరకు ముందు రోజుకు ఒకటి-రెండు లక్షల మంది మాత్రమే వచ్చేవారని, కొత్త గుడి నిర్మాణం అనంతరం ఒక్క రోజులోనే ఎనిమిది లక్షల మంది వరకు భక్తులు తరలివచ్చారని చెప్పారు. తాత్కాలిక ఏర్పాట్లకు బదులు శాశ్వత ఏర్పాట్లు చేయడం వల్లే ఈ రద్దీ సాధ్యమైందని వివరించారు. త్రాగునీరు, టాయిలెట్లు ముందస్తుగానే సిద్ధం చేశామని తెలిపారు.

సమ్మక్కను సకాలంలో గద్దెలపైకి తీసుకురావడంలో పూజారులు సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. కొంతమంది కొత్త పోలీస్ సిబ్బంది పూజారులను గుర్తించలేక పొరపాటు జరిగిందని, అది ఉద్దేశపూర్వకమైంది కాదని స్పష్టం చేశారు.క్యాబినెట్ ఒకరోజు మేడారంలోనే ఉండి నిర్ణయాలు తీసుకోవడం చరిత్రాత్మకమని మంత్రి పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శుక్రవారం వీఐపీ తాకిడి ఎక్కువగా ఉండటంతో కొందరు వీఐపీలు 30 నుంచి 40 వాహనాలతో రావడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడిందని, ఆ సమయంలో కూడా రాజకీయాలు చేయడానికి కొందరు ప్రయత్నించారని విమర్శించారు.

అయినా సాధారణ భక్తులు పూర్తి స్థాయిలో సహకరించడంతో పసర దారిలో ట్రాఫిక్ జామ్ లేకుండా నిర్వహించగలిగామని చెప్పారు. భక్తులు సజావుగా దర్శనాలు చేసుకుని ఆనందంతో తిరిగి వెళ్లారని, కొంతమంది భక్తులకు కలిగిన అసౌకర్యానికి ప్రభుత్వం చింతిస్తున్నదని తెలిపారు. ఈ జాతర అనుభవాల ఆధారంగా వచ్చే జాతరలో ట్రాఫిక్ జామ్ పూర్తిగా లేకుండా మరింత పటిష్ట చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తల్లుల జనప్రవేశం నుంచి వనప్రవేశం వరకు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించామని, ఆ అప్రమత్తత వల్లే కోట్లాది మంది భక్తులు వచ్చినా సజావుగా దర్శనాలు సాధ్యమయ్యాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మేడారం జాతరలో ప్రమాదాలు జరుగుతాయని కొందరు స్వామీజీలు తప్పుడు ప్రచారాలు చేశారని, సమ్మక్క-సారలమ్మలపై ప్రజల్లో పెరుగుతున్న భక్తిని కొందరు తట్టుకోలేకపోతున్నారని ఆమె వ్యాఖ్యానించారు.

కెసిఆర్ కు సిట్ నోటీసులకు వ్యతిరేకంగా జవహర్ నగర్ భారీ నిరసన

- **మున్సిపాలిటీ ఎలక్షన్లలో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం**
- **మాజీ మేయర్ మేకల కావ్య అధ్యక్షుడు కొండల ముదిరాజ్**

జవహర్ నగర్, మహా: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి రాజకీయ దురంధరుడు, అనుభవశాలి, బంగారు తెలంగాణ రూపకర్త, కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై రాజకీయ ప్రతీకారంతో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తెలంగాణ ఆత్మ గౌరవం పై జరిగిన దాడిగా పేర్కొంటూ బృహత్ మహానగర పరిధిలోని జవహర్ నగర్ చెన్నాపురం చౌరస్తాలో బి ఆర్ఎస్ శ్రేణులు ఆదివారం భారీ ఎత్తున నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య,జవహర్ నగర్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాజకీయ కక్షలకు పాల్పడుతుందని బిఆర్ఎస్ పార్టీని భయపెట్టాలనే ప్రయత్నం చేస్తున్నారని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణని ఆగం చేయాలనే ప్రయత్నంలో కాంగ్రెస్ ఉందని ఈ ప్రయత్నాన్ని తెలంగాణ ప్రజలందరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కక్షలు పగలు ప్రతీకారాలకు రాజకీయ పార్టీలు వేదికలు కాకూడదని, 6 గ్యారంటీ పథకాలతో అదరగొట్టిన కాంగ్రెస్ పథకాలు అమలు చేయలేక చతికిలపడిందని, ప్రజల దృష్టి మరల్చడానికే సిట్ పేరిట కొత్త డ్రామాకు తెర లేపారని తెలిపారు. జాతిపిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు నోటీసుల ద్వారా ఎలాంటి ఇబ్బందులు కలిగించినా తెలంగాణ సమాజంతో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఊరుకోరని, రోజుకో డ్రామాలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు హామీ లు అమలు చేయాలని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆలూరి రాజశేఖర్, శోభా రెడ్డి, సుధాకర్ చారి, బండ కింది ప్రసాద్, పల్లపు రవి, దిలీప్, అశోక్ ,బోయిన్పల్లి నరసింహ, పరుశురాం, దివాకర్, అహ్మద్ బాషా, విలాసాగర్ రవి, కొమురయ్య, మహిళా కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మీ కళ్ళు మొక్కుతా ఒకసారి ఓటు వేయండి

మేడ్చల్ ఎంఎల్ ఏ.మల్లారెడ్డి

శామీర్ పేట్, మహా: కాళ్లు మొక్కుతా దయచేసి ఒక్కసారి ఓటు వేయండి అని అంటున్నా ఎమ్మెల్యే మల్లారెడ్డి.. ఆదివారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా లాక్ష్మపూర్ లో 3,5 వార్డ్ లో కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దయచేసి ఈ ఒక్కసారి ఓటు వేసి బిఆర్ఎస్ బలపరచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించలి మీ కళ్ళు మొక్కుతా అని లాక్ష్మపూర్ ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంట్ , నీళ్లు కట్ ఐయ్యాయి రేవంత్ రెడ్డి వచ్చాక తెలంగాణ కు దిష్టి పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి ఎన్నికల ఇంచార్జ్ భద్రారెడ్డి , మాజీ ఎంపిటిసి నాగరాజు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.